SAGE

**SOUTHERN ACTION ON GENETIC ENGINEERING**

*# 101, Kishan Residency, Street No 5, Hyderabad – 500 016*

*Ph: 040 27764577 / 27764722, ddshyderabad@gmail.com website: www.ddsindia.com*

**Convenor**

**P V Satheesh**
*Deccan Development Society*
Hyderabad
Ph: 040 27764577, 27764722
ddshyderabad@gmail.com

**Joint Convenors**

Karnataka

**Babu**
*ICRA*
Bangalore
Ph: 080 25283370,
icra@bgl.vsnl.net.in

Tamil Nadu

**Oswald Quintal**
*KUDUMBAM*
Trichy
Ph: 0431 2331879, 2331842
kudumbamtry@eth.net

# పత్రికా ప్రకటన

మే26, 2017

హైదరాబాద్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చి సంస్థ జన్యుమార్పులు చేసిన జొన్నలను విడుదల చేయటం పట్ల దక్షిణ భారత జన్యుమార్పుల వ్యతిరేక సంస్థ (సదరన్ యాక్షన్ ఆన్ జెనెటిక్ ఇంజినీరింగ్–సేజ్) దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, భారత ప్రభుత్వం ఈ విషయంలో ధృఢమైన వైఖరిని తీసుకుని ఈ సంకర జాతి జన్యు జొన్నలకు అనుమతి ఇవ్వరాదని విజ్ఞప్తి చేసింది.

వ్యవసాయదారులు, శాస్త్రవేత్తలు, పర్యావరణ కార్యకర్తలు, పౌర సమాజం ప్రతినిధుల సంఘటిత వ్యవస్థ సేజ్ సంస్థ. "ఐఐఎంఆర్ చేపట్టిన ఈ పరిశోదన చాలా ఆందోళన కలిగిస్తోంది. దీని వల్ల చాలా ఎదురయ్యే వ్యతిరేక దుష్ఫలితాలు "వివరిస్తూ కేంద్ర పర్యావరణం, అడవుల శాఖ మంత్రికి సేజ్ ఒక లేఖ రాసింది. మెట్ట ప్రాంతాలలోని పేద ప్రజానీకం రోజువారీ ఆహారంలో జొన్నలు అత్యంత ప్రధానమైనవి. పూర్ణ ఆరోగ్యం వారికి అవసరమైన పోషక పదార్థాలను అన్నీ జొన్న అందజేస్తుంది. వారి పశువులకు దాణా కొరతను తీరుస్తుంది. ఇంతటి ప్రాధాన్యత ఉన్న జొన్న పంటలో జన్యుమార్పిడి చేయాలనే ఆలోచన ఎందుకు వచ్చిందో అర్థం కాదు. చాలా ఏండ్లుగా రైతులు జొన్న సాగులో విశేష అనుభవం సంపాదించుకున్నారు. ఎంతో నైపుణ్యం పెంచుకున్నారు. ఈ వాస్తవాన్ని ఐఐఎంఆర్ గుర్తించడానికి ఎందుకు సిద్ధంగా లేదు.

ఈ విధంగా జొన్న పంటలో జన్యుమమార్పిడిని ప్రవేశపెట్టడానికి ఐఐఎంఆరం చేస్తున్న కృషి వెనుక అంతర్జాతీయ జన్యు మార్పిడి పరిశ్రమ ఒత్తిడి ప్రభావం చాలా ఉన్నట్టు కనిపిస్తుందని ఆ లేఖలో సేజ్ ఆరోపించింది. అసలు జన్యుమార్పిడి విధానం మూల కారణాలను పరిశీలిస్తే అందుకు అమెరికా సెనేట్ 2009 లో

ఆమోదించిన అంతర్జాతీయ ఆహార భద్రత చట్టం ప్రధాన కారణంగా కనిపిస్తుంది. (ఈ చట్టాన్ని ఆహార అభద్రతకు మూల కారణంగా సేజ్ భావిస్తున్నది) ఆహార భద్రత చట్టం కింద అమెరికా 700 కోట్ల డాలర్లను కేటాయించింది. ఈ నిధుల సహాయంతో దక్షిణ ఆసియాలో జన్యుమార్పిడి పంటలను ప్రవేశపెట్టాలని అమెరికాలోని జన్యూమార్పిడి పరిశ్రమ ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ ప్రయత్నాలకు ఐఐఎంఆర్ కూడా ప్రభావితం కావటం వల్లనే ఈ రకమైన పరిశోదనలను ప్రారంభించిందని ఆ లేఖలో సేజ్ అనుమానం వ్యక్తం చేసింది. ఢిల్లీ యూనివర్సిటీ కూడా ఇదే రకమైన ప్రభావానికి గురై జన్యు మార్పులు చేసిన ఆవ పంటలను రూపొందించింది.

“జొన్నల విషయానికి వస్తే అసలు జన్యుమార్పుల అవసరమే కనిపించదు. దీనికి జన్యుపరమైన మార్పుల రక్షణ అవసరం ఉండదు. ” అని సేజ్ ఆ లేఖలో స్పష్టం చేసింది. ఈ విధంగా రూపొందించిన సంకర పంటకు తాండం తొలిచే పురుగు నుంచి రక్షణ కల్పించాలనేది ఐఐఎంఆర్ ప్రచారం చేసుకుంటున్నది. అయితే నిజానికి ఈ కాండం తొలిచే పురుగు సమస్య జొన్న రైతులకు పెద్ద సమస్య కానేకాదని ఆ లేఖలో సేజ్ తెలిపింది.“ఈ సమస్యకు పరిష్కార మార్గం ఏమిటో రైతులకు క్షుణ్ణంగా తెలుసు.ప్రత్యేకంగా ఈ పురుగు నివారణ కోసం వాళ్లు ఏ రకమైన క్రిమిసంహారకాలను కానీ, విషపూరిత మందులను కానీ ఉపయోగించరు. కొన్ని లక్షల మందికి పేద ప్రజలకు జొన్నలే ప్రధానమైన ఆహారం. జన్యుపరమైన సంకర జొన్న వల్ల వచ్చే సమస్యలను వారు తట్టుకోలేరు. అందుకు ఖరీదైన పోషక విలువలున్న ఆహారం కోసం వారు పెద్ద మొత్తాలను ఖర్చు చేయలేరు. జొన్నలు, ఇతర ధాన్యాలు వీళ్లందరికీ ఆకలి తీర్చడమే కాదు. ఆరోగ్య రక్షణకు అవసరమైన పోషక పదార్థాలన్నిటినీ తీరుస్తాయి. వారి జీవితాలు వాటిమీదే ఆధారపడి ఉంటాయి. అందువల్ల ఈ జన్యుమార్పిడి జొన్నలను వారిపై రుద్దడం వల్ల వారికి చెప్పలనన్ని కష్టనష్టాలే ఎదురవుతాయి.”

జొన్న పంట సాగులో భాగంగా పటిష్టంగా ఉన్న జీవవైవిధ్యం ప్రాధాన్యతను మంత్రికి రాసిన లేఖలో సేజ్ వివరించిది.ఈ రకమైన జన్యుమార్పులను ప్రవేశపెట్టడం వల్ల సుసంపన్నంగా ఉన్న జీవవైవిధ్యానికి తీరని హాని కలుగుతుంది. మెక్సికో అనుభవాన్ని గుర్తుచేస్తూ, మొక్కజొన్న సాగులో జన్యు మార్పులు ప్రవేశించిన తర్వాత అక్కడి జీవవైవిధ్యం పూర్తిగా దెబ్బతినడమే కాక మరెన్నో సమస్యలు ఎదురైన విషయాన్ని ఆ లేఖలో సేజ్ వివరించింది. మెక్సికోను చూసి ఇండియా కూడా గుణపాఠం నేర్చుకోవాలని సేజ్ సూచించింది.

జన్యుపరమైన మార్పులను అడ్డుకునేందుకు జాతీయ జీవవైవిధ్య సంస్థ ( నేషనల్ బయో డైవర్సిటీ అథారిటీ) కూడా చాలా ప్రయత్నాలు చేసింది. వాటిని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం కూడా దేశ వ్యవసాయ రంగంలోని జీవవైవిధ్య సంపదను సురక్షితంగా కాపాడేందుకు చొరవ తీసుకోవాలని సేజ్ ఆ లేఖలో కోరింది.

జన్యుమార్పులు చేసిన జొన్నల విషయం ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని వాటికి సూటిగా వ్యతిరేకత తెలియజేయడమే కాక వాటికి అనుమతి నిరాకరించాలని సేజ్ విజ్ఞప్తి చేసింది.”



పీ.వీ. సతీశ్

నేషనల్ కన్వీనర్

దక్షిణ భారత జన్యుమార్పుల వ్యతిరేక సంస్థ (సేజ్)

*Enclosures*: SAGE Letter to Minister for Environment & Forests
Sorghum Genetic Resources management http://www.millets.res.in/dsr.php
Media Coverage in Eenadu